క్లుప్తంగా

వీవోఏల ముందస్తు అరెస్ట్



సిరికొండ: హైదరాబాద్‌లో వీవోఏలు చేపట్టిన నిరసన కార్యక్రమానికి మండలంలోని వీవో ఏలు తరలకుండా వారిని సోమవారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. వివిధ గ్రామాలకు చెందిన వీవోఏలను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

నియామకం..



నిజామాబాద్‌నాగారం: జిల్లా బీసీ సంక్షేమ సంఘం మహిళ అధికార ప్రతినిధిగా ధర్పల్లికి చెందిన తేలు సరిత నియమితులయ్యారు. ఈమేరకు సోమవారం నగరంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో మహిళా జిల్లా అధ్యక్షురాలు పట్టెపురం వీణాగౌడ్ ఆమెకు నియామకపత్రం అందజేశారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని వినాయక్ నగర్‌లో గల వినాయక పద్మశాలి ఐక్యవేదిక (8 తర్ప సంఘాల సమూహం) ఆధ్వర్యంలో సోమవారం ఎస్సెస్సీ, ఇంటర్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అత్యధిక ప్రతిభ కనబరిచిన వినాయక్‌నగర్ ప్రాంత విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఇంటర్ అధికారి రఘురాజ్, పద్మశాలి సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు..



నిజామాబాద్ సిటీ: నగరంలోని నాగారం వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయంలో సోమవారం విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం(వీవా) నిజామాబాద్‌డివిజన్ ఆధ్వర్యంలో 10వ తరగతిలో ప్రతిభ చూపిన విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు జయశంకర్ ఆచార్య విశ్వ స్ఫూర్తి ప్రతిభా పురస్కారాలు అందజేశారు. బోధన్ డివిజన్ అసిస్టెంట్ ఏసీపీ కిరణ్ కుమార్, వీవా సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయండి



ఖలీల్‌వాడి: జూన్ 4న కొత్తగూడెంలో జరిగే సీపీఐ బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశు పద్మ అన్నారు. నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో సోమవారం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పద్మ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ప్రజలు సభలో పాల్గొనాలని కోరారు. నాయకులు సుధాకర్, ఓమయ్య, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా ఎలసాని శేఖర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ నెలా 20న చైర్మన్ పదవికి ఎన్నికలు నిర్వహించగా.. చైర్మన్ పదవికి శేఖర్ రెడ్డి ఒక్కరే నామినేషన్ వేశారు. దీంతో ఆయన చైర్మన్‌గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి మురళీ ప్రకటించారు. ఈమేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు. డైరెక్టర్లు అంతిరెడ్డి బాల్‌రెడ్డి, సంతోష్, బంటు రాందాస్, మెట్టు నవీన్, బి నరేందర్, మల్లె వసంత పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో అవార్డు



సుభాష్‌నగర్: హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో సోమవారం ఆదర్శ కళానిలయం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నగరంలోని పద్మానగర్‌కు చెందిన బింగివార్ శ్వేత చిత్రలేఖనంలో అద్భుత నైపుణ్యానికిగాను వండర్ ఉమెన్ అవార్డుతో సత్కరించారు. ఆధ్యాత్మిక వేత్త దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి ‘పన్ను’ పోటు

- ఆస్తిపన్ను వసూళ్లలో బల్దియా అధికారుల ద్వంద్వ వైఖరి
- స్టార్ హోటళ్ల ఆస్తిపన్ను రూ. కోట్లల్లో బకాయిలున్నా పట్టించుకోని వైనం
- సామాన్యులపై మాత్రమే బల్దియా ప్రతాపం



నిజామాబాద్ నగర కార్పొరేషన్ కార్యాలయం

నిజామాబాద్ నాగారం: నగరంలో ఆస్తి పన్ను వసూళ్లలో బల్దియా అధికారులు ద్వంద్వ వైఖరి అవలంభిస్తున్నారు. సామాన్యులు, పేదలు ఆస్తి పన్ను చెల్లించడంలో ఆలస్యమైతే ఇంటికి వెళ్లి, ముక్కుపిండి మరీ వసూళ్లు చేస్తున్నారు. కానీ పెద్దపెద్ద వ్యాపార, వాణిజ్య సంస్థలు ఆస్తి పన్నులు సక్రమంగా చెల్లించకున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. నగరంలోని పలు ప్రధాన స్టార్ హోటళ్ల సుమారు రూ. 10కోట్ల వరకు ఆస్తిపన్ను పెండింగ్‌లో ఉన్నా అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడక పోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఏళ్ల తరబడి బకాయిలే..

నిజామాబాద్‌నగరంలో 3.99 లక్షల జనాభా ఉంది. 90వేల కుటుంబాలున్నాయి. వ్యాపార వాణిజ్య సంస్థలు 3వేలకు పైగా ఉన్నాయి. ప్రతి ఏడాది ఆస్తి పన్ను వసూళ్ల రూ. 35కోట్ల నుంచి 45 కోట్ల వరకు టార్గెట్ ఉంటుంది. ఈ ఏడాది మార్చి 31వరకు రూ. 37కోట్లకు పైగా ఆస్తి పన్ను వసూలు అయింది. కానీ వ్యాపార వాణిజ్య సంస్థలకు సంబంధించిన బకాయిలు అంతంత మాత్రంగానే వసూలు అయ్యాయి. ముఖ్యంగా నగరంలో ఉన్న రెండు స్టార్ హోటళ్లకు సంబంధించి ఆస్తి పన్ను బకాయిలు ఏళ్ల తరబడిగా పెండింగ్‌లో ఉన్నాయి. హైదరాబాద్‌రోడ్‌లో ఉన్న రెండు ప్రధాన స్టార్ హోటళ్ల ఒక్కోటి రూ. 5 కోట్లు, మరొక్కటి రూ. 4 కోట్లు, మరో రెండు స్వీట్‌హోంలు రూ. 20లక్షల లోపు, అలాగే ఇతరత్ర పేరున్న వ్యాపార సంస్థలు రూ.80లక్షల వరకు మొత్తం రూ. 10 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయి.

కోర్టు ఆదేశాల కోసం ఎదురుచూపులు..

ఆస్తి పన్నులు సక్రమంగా చెల్లించకుండా బకాయిల్లో ఉన్న స్టార్‌హోటళ్లు, ఇతర కొన్ని వ్యాపార సంస్థలు కోర్టుకు వెళ్లి కాలయాపన చేస్తున్నారు. ఆస్తిపన్నులు తగ్గించాలని, రాయితీ ఇవ్వాలంటు కోర్టుకు వెళ్లినట్లు అధికారులు చెబుతున్నారు. 2011లో వారు కోర్టుకు వెళ్లగా.. 2018లో కోర్టు బకాయిలు చెల్లించాలని ఆదేశాలు ఇచ్చాయి. మళ్లీ పాత బకాయిల్లో రాయితీ ఇవ్వాలంటు ఇంకోసారి కోర్టుకు వెళ్లారు. దీంతో బకాయిలు పేరుకపోతున్నాయి. మున్సిపల్‌కు సంబంధించిన అధికారులు పూర్తి వివరాలతో కోర్టుకు వివరాలు తెలియజేశారు. కోర్టు ఆదేశాల కోసం వేచి చూస్తున్నారు. ఆదేశాలు వస్తే రూ. 10కోట్ల వరకు బకాయిలు వస్తే మున్సిపాలిటీ ఆదాయం చేకురనుంది.

కోర్టు నుంచి క్లియరెన్స్ రాగానే వసూళ్లు చేస్తాం..

నగరంలోని పలు హోటళ్ల ఆస్తిపన్ను బకాయిలు రూ. 9కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయి. వారు కోర్టుకు వెళ్లడంతో బకాయిలు వసూళ్లు చేయలేక పోయాం. కోర్టు నుంచి అతి త్వరలోనే క్లియరెన్స్ రాగానే, వారి వద్ద నుంచి మొత్తం బకాయిలు వసూలు చేస్తాం.

–నరేందర్, ఆర్‌ఐ, నిజామాబాద్

దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి




డిచ్‌పల్లిలో మాట్లాడుతున్న అధికారులు.. మోపాల్ మండల కేంద్రంలో..

డిచ్‌పల్లి/నిజామాబాద్ సిటీ/మోపాల్(నిజామాబాద్‌రూరల్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని డిచ్‌పల్లి ఎంపీడీవో టీవీఎస్ గోపిబాబు అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల కార్యదర్శులు, విలేజ్ స్పెషల్ ఆఫీసర్లతో సోమవారం ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్ది కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజాప్రతినిధుల సహకారంతో పంచాయతీ కార్యదర్శులు విజయవంతం చేయాలని ఆదేశించారు. ఎవరైన నిర్లక్ష్యం వహించినా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే మోపాల్‌లో ఎంపీడీవో లింగం, తహశీల్దార్ లత ఆధ్వర్యంలో, నిజామాబాద్ రూరల్ మండలంలో తహసీల్దార్ అనిల్‌కుమార్, మండల అధికారి మల్లేష్‌ల ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలపై మండలస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి



డిచ్‌పల్లి ఎంపీడీవో గోపిబాబుకు వినతిపత్రం అందజేస్తున్న గంగాధర్

డిచ్‌పల్లి: గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని ఐఎఫ్‌టీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం మండలకేంద్రంలో ఎంపీడీవో గోపిబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి జీపీ గంగాధర్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కారోబార్లు, బిల్ కలెక్టర్లు, స్వీపర్లు, ఎలక్ట్రీషియన్, వాటర్‌మెన్, డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన దశల వారి పోరాటంలో భాగంగా ఉద్యమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి జీపీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలన్నారు.

సమావేశానికి తరలిరండి..

గ్రామపంచాయతీ కార్మికులు, సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎన్ఆర్ భవన్‌లో నిర్వహించనున్న కార్యక్రమానికి తరలిరావాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వెంకన్న పిలుపునిచ్చారు. డిచ్‌పల్లి మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీపీ సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

మత రాజకీయాలను తిప్పికొట్టాలి

- రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- ధర్పల్లిలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం




ధర్పల్లిలో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్.. నిధుల మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే

ధర్పల్లి: బీజేపీ మతం పేరిట రాజకీయం చేయాలని చూస్తుందని, రాష్ట్రాన్ని దోచుకునేందుకు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రయత్నిస్తున్నారని, ఈ రెండు పార్టీలను తరిమికొట్టాలని ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పిలుపునిచ్చారు. ధర్పల్లిలోని మున్నూరుకాపు కల్యాణ మండపంలో సోమవారం బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా బాజిరెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడి పాలనలో దేశానికే రోల్ మెడల్‌గా నిలిచారని పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను 20 రోజుల పాటు ఘనంగా నిర్వహించుకుందామన్నారు. ఈ వేడుకల్లో పోడు భూముల పట్టాల పంపిణీ, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, దళితబంధు పథకం, గొర్రెల యూనిట్లు అందజేస్తామని పేర్కొన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని భగవాన్ నాయక్ తండాలో జగదాంబ గుడి ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొన్నారు. ఆయనకు బంజారానాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జగదం ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ వీజీగౌడ్, జెడ్పీటీసీ జగన్, ఎంపీపీ సారిక పాల్గొన్నారు.

నిధుల మంజూరు పత్రాల పంపిణీ

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగర శివారులోని రూరల్ ఎమ్మెల్యే నివాసంలో సోమవారం మండలంలోని కంజర్ మున్నూరుకాపు సంఘం కమ్యూనిటీ హాల్‌కు రూ.10లక్షల నిధుల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే గోవర్ధన్ అందజేశారు. నాయకులు రామర్తి కిషన్, మధుసూదన్, నర్సారెడ్డి ఉన్నారు.

డిచ్‌పల్లి: రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం గొల్లపల్లి సర్పంచ్ గుడాల లింగం, వీడీసీ సభ్యులకు పలు అభివృద్ధి పనుల కోసం నిధుల మంజూరు ప్రొసీడింగ్స్‌ను ఎమ్మెల్యే బాజిరెడ్డి అందజేశారు. ఉప సర్పంచ్ గంగవ్వ, రవి యాదవ్, నారాయణ, రాజేందర్, శ్రీనివాస్, సాయిలు, ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

ఇందల్వాయి: మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన సుమారు 32మంది ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బీమా పాలసీని సద్వినియోగం చేసుకోండి



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

నిజామాబాద్‌నాగారం: పోస్టాఫీసుల్లో రూ.10 లక్షల యాక్సిడెంటల్ బీమా పాలసీ కేవలం రూ.399లకే సౌకర్యం కల్పిస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టాఫీసు నిజామాబాద్ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ ఉమామహేశ్వర్ తెలిపారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఆయన మాట్లాడారు. 18 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాలలోపు ఉన్నవారందరు ఈ పాలసీకి అర్హులన్నారు. కేవలం ఆధార్‌కార్డు, వేలిముద్ర ద్వారా చాల సులువుగా ఈ పాలసీలో భాగస్వాములు కావచ్చునన్నారు. అసిస్టెంట్ సూపరింటెండెంట్ నర్సాగౌడ్, సురేఖ, ఇన్‌స్పెక్టర్ సంతోష్‌కుమార్, వేణు తదితరులు పాల్గొన్నారు.

‘మోడల్’ విద్యార్థుల ఎంపిక జాబితా ప్రదర్శన

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశాలకు ఎంపికైన 100 మంది విద్యార్థుల జాబితాను నోటీసు బోర్డులో ప్రదర్శించినట్లు ప్రిన్సిపాల్ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులు జూన్ 9లోపు ప్రవేశాలు పొందాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. విద్యార్థులు సర్టిఫికేషన్ వెరిఫికేషన్ కోసం కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, 5వ తరగతి టీసీ / రికార్డు షీట్, ఆధార్‌కార్డు ఒరిజనల్స్‌తో పాటు ఒక జిరాక్స్ సెట్, పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు తీసుకుని రావాలని తెలిపారు.

ఆన్‌లైన్ క్విజ్ పోటీలకు దరఖాస్తు చేసుకోండి



విద్యార్థులతో మాట్లాడుతున్న నాయకులు

నిజామాబాద్‌అర్బన్: జూన్ 18న నిర్వహించే రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ కోసం నిజామాబాద్ జిల్లా పరిధిలో గల యువతీయువకులు, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్, జిల్లా గ్రంథాలయంలోని విద్యార్థులను సోమవారం ఆయన కలిసి పోటీల వివరాలను తెలియజేశారు. పోటీలో పాల్గొనాలనుకునే అభ్యర్థులు ముందుగా 7661899899 గల నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చిన వెంటనే రిజిస్ట్రేషన్ వెబ్‌లింక్‌తో కూడిన ఒక ఎస్ఎంఎస్‌ను పొందుతారని ఆ లింకు ద్వారా వారి వివరాలను అందులో జూన్ 17లోగా నమోదు చేసుకోవాలన్నారు. మరింత సమాచారం కోసం 81429 03456, 8142803456 నెంబర్లను సంప్రదించాలన్నారు. నాయకులు నిఖిల్, ఇంజిమామ్ ఉన్నారు.

మల్లారంలో చైన్‌స్నాచింగ్

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం మల్లారం గ్రామం లింగేశ్వర గుట్టకు వెళ్లిన ఓ మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు తెంపుకుని పారిపోయిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై లింబాద్రి తెలిపిన వివరాలు ఇలా.. నగరంలోని కోటగల్లికి చెందిన తల్లీకూతురు సునీత, పూజ సోమవారం లింగేశ్వర గుట్ట ఆలయానికి బయలుదేరారు. గుట్ట ప్రధాన ద్వారం వద్ద నడుచుకుంటూ వెళ్తుండగా ఓ యువకుడు ఆరెంజ్ కలర్ బైక్‌పై వచ్చి సునీత మెడలో ఉన్న రెండున్నర తులాల బంగారు గొలుసును తెంపుకుని పారిపోయాడు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

టీచర్స్, లెక్చరర్స్ పోస్టులు భర్తీ చేయండి



బోధన్: ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్స్, లెక్చరర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని బీవీఎస్ (భారతీయ విద్యార్థి సేన) జిల్లా కో–కన్వీనర్ లోకేష్ గౌడ్ డిమాండ్ చేశారు. పట్టణంలో సోమవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం మౌలిక సౌకర్యాలు కల్పించాలని, బోధన్ మండలంలో పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలి




నగరంలోని వివిధ ప్రాంతాల్లో నిరసన తెలుపుతున్న ప్రజా, మహిళా సంఘాల ప్రతినిధులు

ఖలీల్‌వాడి/నిజామాబాద్‌అర్బన్: అంతర్జాతీయ క్రీడాకారులపై ఆదివారం ఢిల్లీలో జరిగిన పోలీసుల దమన కాండను దేశ ప్రజలంతా ఖండించాలని, క్రీడాకారిణులపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని ప్రజా సంఘాలు, మహిళ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం వారు నగరంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కేంద్రం వైఖరిని నిరసిస్తూ పీవోడబ్ల్యు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అలాగే ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. వెంటనే భూషణ్‌సింగ్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా కార్యదర్శి అనిత, పీవోడబ్ల్యు నాయకులు లక్ష్మి నీలం, రాధ, స్నేహిత , డాక్టర్ సరిత, సుజాత, ఆకుల అరుణ కళావతి, పీవోడబ్ల్యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోదావరి, సంధ్యరాణి,పీడీఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు మారుతి, పీడీఎస్‌యు నగర అధ్యక్షులు అఫూర్, ఉపాధ్యక్షులు మహిపాల్ పాల్గొన్నారు.

‘యాదగిరిపై చర్యలు తీసుకోవాలి’



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు

తెయూ(డిచ్‌పల్లి): ఎలాంటి ఆర్డర్స్ లేకుండా తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కుర్చీలో కూర్చుని విధులు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ యాదగిరిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నగర ఇన్‌చార్జి మల్లమారి సుధాకర్ డిమాండ్ చేశారు. తెయూలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్సిటీలో నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటున్న యాదగిరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగర అధ్యక్షురాలు మహేశ్వరి, కార్యదర్శి సమాధాన, రవి తదితరులు పాల్గొన్నారు.

మెకానిక్‌లకు రూ.5వేల జీవన భృతి ఇవ్వాలి



సుభాష్‌నగర్: ఎలక్ట్రికల్ మోటార్ రివైండింగ్ మెకానిక్ అసోసియేషన్ (టీఈఎంఆర్ఎంఏ) ప్రతినిధులకు వయస్సుతో నిమిత్తం లేకుండా నెలకు రూ.5వేల జీవనభృతి ఇవ్వాలని అసోసియేషన్ అధ్యక్షుడు రాజాకిషన్, ప్రధానకార్యదర్శి గిరి స్వామి డిమాండ్‌చేశారు. ఈమేరకు సోమవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దసంఖ్యలో కలెక్టరేట్‌కు తరలివచ్చి ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మెకానిక్ కమ్యూనిటీల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో 5ఎకరాలు, ప్రతి టౌన్, మండల కేంద్రాల్లో 5గుంటల ప్రభుత్వ భూమి కేటాయించాలన్నారు. అలాగే తమను ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. నగర అధ్యక్షుడు నాగరాజు, ముస్తాఫా, మహమూద్ అలీ, ఆరీఫ్, జలీల్ బాయ్, మోహన్, సత్యం, వసీం, ఖలీల్, హకీమ్, అన్ని మండలకేంద్రాలు, గ్రామాల నుంచి మెకానిక్‌లు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,250	వెండి (కిలో)	74,800
22 క్యారెట్స్	57,396		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	క్యాప్సికం	50	70
బెండకాయ	20	40	గాజరుగడ్డ	35	50
బీరకాయ	20	40	పచ్చిమిర్చి	40	60
దొండకాయ	12	24	దోసకాయ	15	30
బీర్నీసుకాయ	80	100	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	10	20
వంకాయ	20	40	గోబిపువ్వు	20	40
పాలకూర	30	50	బీట్‌రూట్	25	50
మెంతికూర	50	70	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	40	60
పుదీనా	30	50			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 మేమ్ ఫేమస్ 10.30, 01.25
2018(తెలుగు) - 4.20, 10.20
బిచ్చగాడు-2 - 07.25

స్క్రీన్-2 2018(తెలుగు) -01.30,07.30
ది కేరళ స్టోరీ (తెలుగు) 04.30
మేమ్ ఫేమస్ 10.30

స్క్రీన్-3 2018(తెలుగు) 10.30
కేరళ స్టోరీ(తెలుగు)-01.35
మేమ్ ఫేమస్ 04.30, 07.20
ఫాస్ట్ ఎక్స్ (తెలుగు- 3డీ) 10.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 ఫాస్ట్ ఎక్స్ (ఇంగ్లీష్- 3డీ) 10.30,7.10
2018(తెలుగు) 01.00,10.05
ఫాస్ట్ ఎక్స్ (తెలుగు- 3డీ) 04.10

స్క్రీన్-2 ది లిటిల్ మెర్మైడ్ (ఇంగ్లీష్-3డీ)- 10.25, 07.35
ది కేరళ స్టోరీ (తెలుగు) 01.20–బిచ్చగాడు2 4.20
ఫాస్ట్ ఎక్స్ (తెలుగు- 3డీ) 10.30

స్క్రీన్-3 జేత్ర 11.05
మళ్లీ పెళ్లి 01.40,07.40
మేమ్ ఫేమస్ 04.30,10.30

స్క్రీన్-4 ది కేరళ స్టోరీ (తెలుగు) 10.35,
మెంటో(తెలుగు) 01.35,10.00
గ్రే ది స్పై హూ(తెలుగు) 04.10
2018(తెలుగు) 06.50
మెన్‌టూ(తెలుగు) 10.00

దేవి	బిచ్చగాడు2
నటరాజ్	మళ్లీ పెళ్లి
లలితామహల్	మేమ్ ఫేమస్
విజయ్	2018(తెలుగు)